# రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

- భారత రాజ్యాంగ రక్షణే బాబా సాహెబ్ కు నిజమైన నివాళి







**బోథ్, డిసెంబర్ 6(డిడి9వార్త):** నవభారత రాజ్యాంగ నిర్మాత, న్యాయకోవిదుడు,అంటరానితనంఅసమనాతలనురూపుమాపిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ వర్ధంతి సందర్భంగా బోథ్ పట్టణ కేంద్రంలో బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికిశనివారం రోజు పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు.బోథ్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో పంచశీజెండాను అవతనం చేసి రెండు నిమి షాలమౌనంపాటించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు సందిగ్ధ కాలంలో ప్రపంచం గర్వించ దగ్గ రాజ్యాంగాన్ని భారతదేశానికిఅందించాలని, కుల, మత, జాతి,వర్గ వివక్ష అసమానతలు లేకుండా అందరికీ హక్కులు కల్పించాడని కొని యాడారు. మానవసమూహహక్కులు కాపా డుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తెలిపారుఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువ జన సంఘం మండల అధ్యక్షుడు కంది ప్రవీణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడాల స్వామి,పసుల చంటి, గొర్ల రాజు యాదవ్, మెరుగు భోజన్న,గొర్ల సురేందర్ యాదవ్, వెంకటేష్ చిటికేసి, అబూద్,షాకిర్, ఇర్షద్ పలు యువజన సంఘాల సభ్యులు పలువురు పట్టణ ప్రముఖులు నివాళులర్పించారు.బోథ్ పట్టణ%శీ% కు సర్పంచ్ పదవి ఆశిస్తున్న మెజార్టీ అభ్యర్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## దక్షిణాఫ్రికాలో తెలంగాణ యువకుడిని కిడ్నాప్ చేసిన ఉగ్రవాదులు



**హైదరాబాద్ :** ఉపాధి కోసం దక్షిణాఫ్రికా వెళ్లిన భువనగిరి యువకుడిని కిడ్నాప్ చేసిన జేఎన్ఐఎం ఉగ్రవా దులుయాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బండసోమారం గ్రామంలో నివాసముంటూ, హైదరాబాద్ నగరంలోని ఒక బోర్ వెల్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న ప్రవీణ్(23) అనే యువకుడుగత ఏడాది కంపెనీ పని మీద దక్షిణాఫ్రికాలోని మాలి దేశానికి వెళ్లిన ప్రవీణ్ గత నెల 22వ తేదీ నుండి ప్రవీణ్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో భయాందోళనకు గురైన అతని తల్లిదండ్రులుగత నెల 23వ తేదీన విధులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో, జేఎన్ఐఎం ఉగ్రవాదులు ప్రవీణ్‌ను కిడ్నాప్ చేసినట్టు తెలిపిన బోర్ వెల్ కంపెనీ యాజమాన్యందక్షిణాఫ్రికా దేశంతో సంప్రదింపులు జరిపి తమ కొడుకును ఎలాగైనా స్వదేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్న ప్రవీణ్ తల్లిదండ్రులు.

## ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

- ప్రభుత్వంకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సంఘం వినతి





**బజార్ హత్నూర్, డిసెంబర్ 6(డిడి9వార్త):** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం మహా సభను జరిపారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు తీర్చటములో మా సంఘం ఎల్లప్పుడూ ముందు ఉంటుంది అని అన్నారు.ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.అనంతర ం బజార్ హత్నూర్ మండల ఐక్య ఉపాధ్యాయ సంఘం కమిటీని ఎంపిక చేశారు.మండల కమిటీ అధ్యక్షులుగా భగత్ బాపురావ్,ప్రధాన కార్యదర్శి గా పాముల మల్లయ్యను ఎన్నుకోగా మిగితా వారు సభ్యులుగా ఉన్నారని తెలిపారు.

# పురాతనమైన బరంపూర్ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేసిన ఎమ్మెల్యే.









**బజార్ హత్నూర్, డిసెంబర్ 6(డిడి9వార్త):**
ఆదిలాబాద్ జిల్లాబోథ్ నియోజకవర్గం లోని తలమడుగు మండలం బరంపూర్ గుట్టపై వెలసిన అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబ సమేతంగా భక్తి శ్రద్దలతో దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదిలాబాద్కు చెందిన మాజీ మంత్రి జోగు రామన్న కూడా ఈ పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రతీ శనివారం పురాతనమైన ఈ బరంపూర్ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు.తాను మొక్కు మొక్కుకున్న సందర్భంగా ఈ శనివారం తనకు అన్నదానం నిర్వహించే అదృష్టం కలిగిందన్నారు. ఈ ఆన్లైన్ కాలంలో సైతం ప్రజలు భక్తి మార్గంలో నడవడాన్ని చూసి సంతోషం కలిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బోథ్,సొనాల,బజార్ హత్నూర్ మండలాల ప్రజలకు శుభ వార్త చెప్పిన టీజీఆర్టీసీ.ఆదిలాబాద్ మేనేజర్.

**బజార్హత్నూర్, డిసెంబర్ 6 (డిడి9వార్త):-** బోథ్,సొనాల,బజార్హత్నూర్మండలాల ప్రజలకు ఆదిలాబాద్ టీజీ ఆర్టీసీ అధికారులు శనివారం రోజు ఒక శుభవార్తను అందించారు.ప్రతీ రోజు హైదరాబాద్ నుంచి రాత్రి 9 గంటలకు , %జీదీూ% (జూబ్లీ బస్ స్టేషన్ )నుంచి రాత్రి 10 గంటలకు కొత్త సూపర్ లగ్జరి బస్సు సర్వీస్ను ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభం చేసి నడిపనున్నట్లు ఆదిలాబాద్ టీజీ ఎస్ ఆర్ టీ సి డిపో మేనేజర్ జి ప్రతిమా రెడ్డి శనివారంతెలిపారు.హైదరాబాద్ నుంచి రాత్రి 9 గంటలకు బయలు దేరి 10 గంటలకు సికింద్రాబాద్ జూబ్లీ బస్సు స్టేషన్ చేరుకొంటుంది. అటునుంచి ఆర్మూర్,నిర్మల్నేరడిగొండ,బోథ్ సోనాల,బజార్హత్నూర్ , ఇచ్చోడ మీదుగా ఆదిలాబాద్ కు చేరుకుంటుందని తెలిపారు.కొత్త సూపర్ లగ్జరీ సర్వీస్ సేవలు బోథ్,సోనాల, బజార్హ త్నూర్ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్టీసీని ఆదరించాలని,ముందస్తు రిజర్వేషన్ సంప్రదించాలనిడిపో మేనేజర్ జి ప్రతిమారెడ్డి పేర్కొన్నారు.

# బజార్ హత్నూర్లోఅంబేద్కర్ వర్ధంతి

**బజార్ హత్నూర్, డిసెంబర్ 6(డిడి9వార్త):**
ధర్మ సమాజ పార్టీ పలువురు బజార్ హత్నూర్ ప్రముఖులు కల్సి డాక్టర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం రోజు బజార్ హత్నూర్ మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ సమీపంలోపాత బస్ స్టాండ్ వద్ద నిర్వహించారు. ధర్మాసమాజ్ పార్టీ మండల నాయకులు సర్కిల్ నరేష్,బజార్ హత్నూర్ గ్రామ ప్రముఖులు చట్ల వినీల్, గాండ్ల స్వామి,కానిందే ఉద్ధవ్, కళ్లెం విట్టల్ ,పడవల రాజు, దర్శన్కర్ కైలాస్, ప్రేమ్ దాస్,తుకారామ్, సీతరామ్, విశ్రాంత ఉపాధ్యాయులు లక్కం శంకర్,పండిత్, నారాయణ,నర్సయ్య,ముకుంద్ రావ్పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## బోధన్ లో అంబేద్కర్ కు ఘనంగా నివాళి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 06,(డీడీ9 వార్త) :** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా బోధన్ పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్, పోలీసు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు వివిధ దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు పంచశీలతో ప్రతిజ్ఞ చేశారు. నివాళులు అర్పించిన వారిలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్, పట్టణ సీఐ వెంకటనారాయణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అనాంపల్లి ఎల్లయ్య, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ కో-కన్వీనర్ నీరడి రవి, మాజీ ఎంపీపీ గంగశంకర్ తదితర ప్రజాప్రతినిధులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదబాధితులకు సహాయపడి మానవత్వం చాటుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

- క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే.







**బజార్ హత్నూర్, డిసెంబర్ 6 (డిడి9వార్త):-** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చొడ మండలంలోని సాత్ నంబర్ గ్రామం వద్ద 44వ జాతీయ రహదారిలో రోడ్డు పై శనివారం ప్రమాదం జరిగింది.ఇంద్రవెల్లి నుంచి కుంటాల వెళ్తున్న కారును కంటైనర్ వెనక నుంచి ఢీ కొట్టింది. అటుగా వెళ్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని తక్షణమే అంబులెన్స్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యే వెంట నాయకులు తుల శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, సుధాకర్, దేవేందర్ రెడ్డి, రాథోడ్ రమేష్ ఉన్నారు.

## బాన్సువాడలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు కఠిన చర్యలు : ట్రాఫిక్ ఎస్సై అశోక్ హెచ్చరిక



**బాన్సువాడ,నవంబర్ 06(డిడి9 వార్త):** బాన్సువాడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను కట్టుదిట్టం చేయనున్నట్లు ట్రాఫిక్ ఎస్సై అశోక్ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ఉల్లంఘనలు చేసే వారికి ఎలాంటిమినహాయింపులుండవని ఆయన స్పష్టం చేశారు. ఈ సందరరేగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చలాన్లు విధిస్తామని హెచ్చరించారు. వ్యాపార వాణిజ్య సముదాయాలకు చెందిన వారు తమ దుకాణాల ముందు వాహనాలు అడ్డదిడ్డంగా నిలపకుండా చూడాలని సూచించారు.అలాగే, బస్టాండ్ మరియు తాడ్కోల్ చౌరస్తా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటుతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు పూర్తిగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు కానిస్టేబుల్ నవీన్, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బరంగేడ్గిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**బీర్కూర్,నవంబర్ 06(డిడి9 వార్త):** బీర్కూర్ మండలంలోని బరంగేడ్గి గ్రామంలో అంబేద్కర్ సంఘసభ్యులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన 69వ వర్ధంతిని గ్రామ ప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించారు.దేశంలో బడుగు%--%బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన అంబేద్కర్ గారు, ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాలని ద ృఢ సంకల్పంతో భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయుడు.అలాంటి మహెూన్నత నాయకుడి సేవలను స్మరించుకుంటూ స్థానికులు పూలమాలలు సమర్పించి, దీపాలు వెలిగించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘసభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## చౌట్‌పల్లిలో పోరు హెూరాహెూరీ : సర్పంచ్ పదవికి పది మంది దరఖాస్తు



**నిజామాబాద్, డిసెంబర్ 06,(డీడీ9 వార్త) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ దాఖలు ప్రక్రియ చౌట్‌పల్లి గ్రామంలో శనివారం ముగిసింది. నామినేషన్ చివరి రోజు ప్రజల రద్దీ కనిపించగా, సర్పంచ్ పదవికి మొత్తం 10 మంది అభ్యర్థులు, వార్డు సభ్యుల స్థానాలకు 38 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఎన్నికల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో నామినేషన్ కేంద్రంలో ప్రక్రియ ప్రశాంతంగా, ఎలాంటి అపశ్రుతులు లేకుండా సాగింది. అభ్యర్థులు, వారి ప్రతినిధులు అవసరమైన పత్రాలను సమర్పించగా, పోలీసుల భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండడంతో కేంద్రం వద్ద ఎలాంటి గుమిగూడింపులు చోటుచేసుకోలేదు.

## బరంగ్ ఎడ్గి గ్రామస్థుడు లింగమయ్య దుర్మరణం





**బాన్సువాడ, నవంబర్ 06(డిడి9 వార్త):** బీర్కూర్ మండలంలోని బరంగ్ ఎడ్గి గ్రామానికి చెందిన ధమ్మని లింగమయ్య(65) పొలం వద్దకాలువలో పడి మ ృతిచెందారు. గ్రామస్థుల సమాచారం ప్రకారం, లింగమయ్య గన్నారం శివారులోని పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఆయన ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ అనుకోకుండా జారి కాలువలో పడిపోయింది.తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మ ృతిచెందినట్లు స్థానికులు తెలిపారు.ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.పోస్టుమాస్టమ్ నిమిత్తం బోధన్ ప్రభుత్వ హాస్పత్రికి తరలించారు.


## రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం ఉద్ధృతం



**నిజామాబాద్, డిసెంబర్ 06,(డీడీ9 వార్త) :** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మార్పణం చేసుకున్న సాయి ఈశ్వర చారి బలిదానంపై బీసీ సంక్షేమ సంఘాలు భగ్గుమన్నాయి. బీసీలకు న్యాయం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపిస్తూ శనివారం నిజామాబాద్ నగరంలోని హనుమాన్ జంక్షన్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ... జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా, అగ్రవర్ణాలకు చెందిన కొందరు దురహంకారులు న్యాయస్థానాల్లో కేసులు వేసి అడ్డుకోవడం దారుణమన్నారు. ఈ దగా, మోసాన్ని జీర్ణించుకోలేకే విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి పెట్రోల్ పోసుకుని ఆత్మహుతి చేసుకోవడం తీవ్రంగా కలిచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మొదలైంది.. ఇప్పుడూ అంతే నాటి తెలంగాణ ఉద్యమ సమయంలో వేలాది మంది బలిదానం చేస్తే అందులో సింహభాగం బీసీలే ఉన్నారని సుధాకర్ గుర్తు చేశారు. నేడు కూడా ఇలాంటి పరిస్థితులే ఎదురైతే, ఈసారి ఆత్మహత్యలు ఉండవు... బీసీల తిరుగుబాటు తప్పదని ఆయన ప్రభుత్వాలను తీవ్రంగా హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి, సాయి ఈశ్వర చారి బలిదానంతో ఈ ఆత్మార్పణలు ఆగిపోయేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను తక్షణమే షెడ్యూల్ 9 లో పొందుపరిచి, బీసీలకు న్యాయంగా చెందాల్సిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు సత్య ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగా ణ ఉద్యమంలో, నేటి బీసీ ఉద్యమంలో మొదటగా ఆత్మార్పణ చేసింది విశ్వబ్రాహ్మణులేనని గుర్తుచేశారు. నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్ మాట్లాడుతూ.. మా వాటా మాకు ఇచ్చేంతవరకు బీసీ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ఈ దీక్షలో దర్శనం దేవేందర్, సత్య ప్రకాష్, కొయ్యాడ శంకర్, కరిపే రవీందర్, బగ్గలి అజయ్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ భద్రత : సీపీ సాయి చైతన్య



**నిజామాబాద్, డిసెంబర్ 06,(డీడీ9 వార్త) :** గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పూర్తి నిష్పాక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం మినీ కానారేన్స్ హాల్ నుంచి పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వీడియో కానారేన్స్ నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారులు, ఎస్‌హెచ్‌ఓలతో కమిషనర్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ద ృష్ట్యా ఒక్కో పోలీసు అధికారి అత్యంత జాగ్రత్తగా విధుల్లో ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. అక్రమాలపై చెక్‌పోస్టుల్లో కఠిన తనిఖీలుడబ్బు, మద్యం ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల రవాణాపై ప్రత్యేక ద ృష్టి సారించాలని, చెక్‌పోస్టుల్లో ఇతర విభాగాలతో సమన్వయంతో నిరంతర తనిఖీలు కొనసాగించాలని కమిషనర్ ఆదేశించారు. విజిబుల్ పోలిసింగ్ %--% గ్రామాల్లో పెట్రోలింగ్ బలోపేతం విజిబుల్ పోలిసింగ్‌ను పెంచుతూ నాకబందీలు, అకస్మిక తనిఖీలు జరపాలని తెలిపారు. ఎస్‌హెచ్‌ఓలు, వీపీవోలు గ్రామాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. వివాదాస్పద, సున్నిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజల్లో నమ్మకం కలిగించాలని చెప్పారు. అనుచిత వ్యాఖ్యలు, ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. అనుమానితుల కదలికలను గమనించేందుకు లాడ్జీలు, గెస్ట్ హౌసులు, కమ్యూనిటీ హాల్స్‌లో తనిఖీలు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. రాజకీయ కార్యకలాపాల్లో పోలీస్ సిబ్బంది ఎలాంటి ప్రమేయం ఉండకూడదని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే శాస్తి చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ఎన్నికల్లో సమస్యలు స ృష్టించిన వ్యక్తులను బైండోవర్ చేయాలని, అవసరమైతే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు పకడ్బందీగా ఉండాలని, అనవసర గుమికూడింపును అడ్డుకోవాలని, వాహనాలు %--% అనుచరుల సంఖ్య నియమావళి మేరకే ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కేంద్రం లోపల, బయట సీసీటీవీ పర్యవేక్షణ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థుల మధ్య ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ వీరయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## హెూమ్ గార్డ్స్ సేవలు వెలకట్టలేనివి: సీపీ సాయి చైతన్య






**నిజామాబాద్, డిసెంబర్ 06,(డీడీ9 వార్త) :**
63వ హెూమ్ గార్డ్స్ రైసింగ్ డే కార్యక్రమాన్ని శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పరేడ్‌కు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అయన మాట్లాడుతో... హెూమ్ గార్డ్స్ సేవలు శాంతిభద్రతల నిర్వహణ, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణలో అమూల్యమని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో, ఎన్నికల బందోబస్తులో, పండుగల సమయంలో వీరి పాత్ర ప్రశంసనీయం అని అన్నారు. హెూమ్ గార్డ్స్ సంక్షేమం కోసం రూ.10,000 మెడికల్ గ్రాంట్‌ను 6 మందికి, కోవిడ్ సమయంలో 131 మందికి రూ.5,000 చొప్పున సాయం చేసినట్లు చెప్పారు. రోజువారీ భత్యం రూ.921 నుంచి రూ.1,000కు పెంచినట్లు, రూ.33 లక్షల వైద్య బీమా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వివరించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 20 మంది సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ బస్వా రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్, శేఖర్ బాబు, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనలో మతపెద్దల పాత్ర కీలకం





**నిజామాబాద్, డిసెంబర్ 06,(డీడీ9 వార్త) :**
బాల్యవివాహాల నిర్మూలనలో మత పెద్దలు ముందుండాలని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పిలుపునిచ్చారు. మహిళా, శిశు, వయోవ ృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గంగాస్థాన్ ఫేజ్%--%2లోని రామక ృష? మఠంలో అన్ని మతాల పెద్దలతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా కమిషనర్ గారు మాట్లాడుతూ .... బాల్యవివాహాల కోసం తప్పుడు ఆధార్, పాన్ కార్డులు సమర్పించే ఘటనలు పెరుగుతున్నాయని, 2006 చట్టం ప్రకారం ఇలాంటి వారికి కఠిన శిక్షలు ఉంటాయని చెప్పారు. వయస్సు నిర్ధారణలో మతపెద్దలే ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. బాల్యవివాహాలు జరగబోతున్న సమాచారం ఎవరికైనా తెలిసినా వెంటనే పోలీసులకు, శిశు సంక్షేమ శాఖకు, లేదా 1098 హెల్ప్‌లైన్‌కు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఆపై పవర్‌పాయింట్ ద్వారా బాల్యవివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు సధామ్ లక్ష్మీ, జిల్లా సంక్షేమ అధికారి ఎస్.కె. రసూల్ బీ, మైనారిటీ శాఖ అధికారి క ృష?వేణి, డీసీపీఓ చైతన్య, ట్రైనర్స్ సునిత, స్వప్న, ఆదిత్య, హిందూముస్లిమ్%--%క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు.

